## పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి

5




# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

ఆదివారం 02 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# 'పాలేరు'కు మహర్దశ



- రూ.45.50కోట్ల వ్యయంతో 100పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు
- మంత్రి పొంగులేటి చొరవతో జీవో ఆర్ టీ నెం. 68 విడుదల చేసిన ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. ఇప్పటికే ఇంజనీరింగ్ కళాశాలకు నూతన భవనం.. కూసుమంచిలో కొత్త జూనియర్ కళాశాల.... ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలో నర్సింగ్ కళాశాల... పొన్నెకల్ లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల... నియోజకవర్గంలోని ఆయా ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.... ఏదులాపురం మున్సిపాలిటీ ఏర్పాటు... ఇలా చెప్పుకుంటూ పోతే గడిచిన 15 నెలల కాలంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. పాలేరు నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా అడుగులు వేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తాజాగా కూసుమంచి కేంద్రంగా 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంజూరు చేయించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు 100పడకల ఆసుపత్రి మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీ మేరకు మంత్రి పొంగులేటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే హామీని నెరవేర్చారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 24వ తేదీన రూ. 45. 50కోట్ల వ్యయంతో 100పడకల ఆసుపత్రిని మంజూరు చేస్తూ జీవో ఆర్ టి నెం. 68 రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో పాలేరు నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. ఆసుపత్రిని మంజూరు చేయించిన మంత్రి పొంగులేటికి పాలేరు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## 'అగ్రి ఇన్ పుట్' క్రికెట్ విజేత భద్రాద్రి కింగ్స్

- రన్నరప్ గా ఖమ్మం అగ్రి ఎంప్లాయిస్
- అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయిస్ క్రికెట్ పోటీలు గ్రాండ్ సక్సెస్
- ముఖ్య అతిథులుగా డా.తుమ్మల యుగంధర్, మేయర్ నీరజ
- మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా రాజేష్
- ఉల్లాసంగా సాగిన అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయిస్ క్రికెట్ పోటీలు
- క్రీడల మీడియా పార్టనర్‌గా కెరటం న్యూస్

3



## జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో ఎస్‌బీఐటీ ప్రతిభ

- మూడవ బహుమతి గెలుచుకున్న యస్‌బిఐటి విద్యార్థులు

2





4

## ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ప్రతిభ

## ఆరోగ్యంతో జీవించడమే ఆనందం: నున్నా నాగేశ్వరరావు

- ఆర్క హాస్పిటల్, అఖిల కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య సేవలు
- విజయవంతంగా జరిగిన నెల నెలా మెడికల్ క్యాంపు...

2



## కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలకు కూరగాయలు పంపిణీ చేసిన తోట రామారావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

క్రైస్తవ సోదరీ సోదరీమణుల దైవానుగ్రహం కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవ ఉత్సవాలలో భాగంగా రోజువారి అవసరమైన మరియు మా అన్నదాన కార్యక్రమానికి కూరగాయలను ఎక్స్ కార్పోరేటర్ తోట రామారావు గారు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉత్సవాలలో ఆహ్వానితులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులు అత్యంతలి ప్రతిష్టాత్మకంగా చేసుకునే ఈ కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవంలో ఆ ప్రభువు ఆశీస్సులతో నాకు పాల్గొనే అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని. ఎవరు ఏ మతస్తులైనా అందరం అన్నదమ్ములవలే కలిసి ఉండాలని, అందరి దైవ కార్యక్రమాలలో కులాలకతీతంగా పాల్గొనాలని తెలియజేస్తూ. ఈ మహోన్నత పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మత పెద్దలకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేలాది క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## దామల్ల శేషమ్మకి నివాళులర్పించిన లింగాల రవికుమార్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మాల మహానాడు ఉద్యోగ సంఘాల నేత దామల్ల జానకి రాములు తల్లి గారైన దామల్ల శేషమ్మ అకాల మరణానికి చింతిస్తూ ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన దశదినకర్మకు బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మరియు మాల మహానాడు అంబేద్కర్ సంఘం నేతలు హాజరై వారి చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలు అంబేద్కర్ సంఘం మాల మహానాడు నేతలు దామల్ల సత్యం గుమ్మడి కనకరాజు తెలగమల్ల కాశయ్య కందుల రాంబాబు పట్టేటి ఉదయ్ దామల పాపారావు గాదరి బాబు కామా ప్రభాకర్ కరాటే వేణు చింతల గురుమూర్తి గొట్టముక్కల శ్రీనివాస్ దారా సంజీవ్ గోలి గోపి తదితరులు పాల్గొని శేషమ్మగారికి నివాళులర్పించారు.

## విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థుల ప్రదర్శనలు

### ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జమ్మిబండ నారాయణ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు వివిధ సబ్జెక్టులలో ప్రాజెక్టులు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎంతో ఆకర్షించుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోని , శాస్త్రీయ వైఖరిని పెంపొందించుకుని, పరిశోధనా త్మక ధోరణిలో నడవాలని సూచించారు . చిన్నారుల మేధస్సు నుంచి ఆవిష్కృతమైన రకరకాల ప్రదర్శనలు నూతన ఆలోచనలకు నాంది పలకాలని కోరారు . ఏజీఎం రాంకి ఈ ప్రదర్శనలో సోలార్ సిస్టం ఒక చిన్న పాటి మ్యూజియం అందరినీ ఆకట్టుకునే విధంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి , జెడ్ సి ఓ ప్రవీణ్ , చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద, కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ , ప్రిన్సిపల్ రేఖ , ఎఒ నరసింహారావు,ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంతో జీవించడమే ఆనందం: నున్నా నాగేశ్వరరావు

- **ఆర్క హాస్పిటల్, అఖిల కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య సేవలు...**
- **విజయవంతంగా జరిగిన నెల నెలా మెడికల్ క్యాంపు...**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రతి నెల నెలా మొదటి శనివారం ఖమ్మం మంచికంటి పంక్షన్ లో జరిగే ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం విజయవంతంగా జరిగింది. సీపీఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బీవీకే కమిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపులో బిపి, షుగర్, పక్షవాతం, కంటి, చెవి, ముక్కు , గొంతు పేషెంట్లకు పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. నగరంలోని ప్రముఖ హాస్పిటల్ ఆర్క హాస్పిటల్ మరియు అఖిల కంటి హాస్పిటల్ సౌజన్యంతో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపులో జరిగిన సభలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిపి, షుగర్ తో ఇబ్బంది పెడుతున్న ప్రజల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి రోజు వారి జీవితంలో ఒత్తిడికి లోనుకావడం, బిజీ బిజీగా నడుస్తున్న ఈ కాలంలో బిపి షుగర్ తో భాదపడుతున్న వారు సంఖ్య పెరిగింది అని తెలిపారు. సమతుల్యంగా ఆహారం తీసుకోవడం ద్వారా బిపి, షుగర్ అరికట్టాలి అని సూచించారు. టెస్ట్ లకు, మందులకు బాగా ఖర్చు పెరిగింది అని, ఈ నేపథ్యంలోనే పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రతి నెలా తప్పకుండా మెడికల్ క్యాంపు నిర్వాహణకు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి మనిషి ముందు తన ఆరోగ్యంపై దృష్టి సారించి ఆనందంగా జీవితం కొనసాగే విధంగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు ఉదయం ఉచితంగా అల్పాహారం






అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నెలా మరింతగా మెరుగైన వైద్యం కోసం స్పెషలిస్ట్ డాక్టర్ ను క్యాంపు కు ఆహ్వానించి టెస్ట్ లు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు లో వైద్య సేవలను విస్తృత పరచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే నెల మొదటి శనివారం ఏప్రిల్ 1న తిరిగి మెడికల్ క్యాంపు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్లు వీరపనేని ప్రదీప్, టి. దుష్యంత్ రావు, జి శ్రీనివాస్, కుతుంబాక అఖిల, రష్మీ దుర్గా, సి.భారవి, రావిళ్ళ రంజిత్, పి.సుబ్బారావు, జి.రాజేష్ నాయకులు వై.శ్రీనివాసురావు, సుబ్బారావు, బోడపట్ల సుదర్శన్, పి ఝాన్సీ, ఆర్క హాస్పిటల్ మేనేజర్ జాగర్లమూడి ప్రసాద్ , నర్రా రమేష్, అఫ్జల్ , జె వెంకన్న బాబు, అబ్బులు, వాసిరెడ్డి వీరభద్రం, భద్రం, జె వెంకన్న బాబు, మల్లికార్జున్ రెడ్డి, గుమ్మడి బిక్షం, శివనారాయణ , పి.నాగేశ్వరరావు, కృష్ణారావు , దాసు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోడు పట్టని ప్రభుత్వాలు..

### రైతు సంఘం రాష్ట్ర నేత భాగం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**




కష్టనష్టాలతో పంటలు పండించి పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నా రైతుల గోడు పట్టించుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు ఆరోపించారు. శనివారం కొనిజర్ల కళ్యాణ మండపంలో తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర సంఘం కొణిజర్ల మండలం మూడో మహ సభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారములోకి వచ్చాక రైతుల ప్రయోజనాలు దెబ్బతీసేందుకు వ్యవసాయం మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పరిపాలన అందిస్తున్నాడని వారు విమర్శించారు. రాష్ట్రంలో పంటల బీమా పథకం లేక రైతులు పంట నష్టం జరిగి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చినాక అమలు చేయడంలో మొసలి కన్నీరు వలకపోస్తున్నారని వారు పేర్కొన్నారు. పంట రుణమాఫీ, రైతు రైతు భరోసా, సంపూర్ణంగా అమలు చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు. రైతులకు మేలు జరగాలి అని ప్రభుత్వాలకు చిత్త శుద్ధి ఉంటే పంటల మద్దతు ధర గ్యారెంటీ చట్టాలు చేసి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ వ్యవసాయం రైతులను చిన్న చూపు చూడటం వల్లే పల్లె రైతాంగం కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపిన సంగతి నీ ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలని వారు సూచించారు. వైరాలో 20వ తారీకు ఖమ్మం జిల్లా రైతు సంఘం మహాసభ జయప్రదం చేయాలని వారు



పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రాష్ట్ర రైతు సంఘం సీనియర్ నాయకులు అడప రామకోటయ్య, జమ్ముల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు, తాటి వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య, పెద్దమల రత్తయ్య, స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు. మహాసభకు ముందుగా రైతు సంఘం జెండాను తాత బాబు, పెద్దమల్ల రత్తాలు పతాకాన్ని ఆస్కరించారు. రైతు సంఘం మండల అధ్యక్షుడిగా దేరంగుల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా తాండు సోమయ్య తోపాటు 15 మంది కార్యవర్గ సభ్యులు 45 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభ ఎన్నికున్నది.

# ‘అగ్రి ఇన్ పుట్’ క్రికెట్ విజేత భద్రాద్రి కింగ్స్

- రన్నరప్ గా ఖమ్మం అగ్రి ఎంప్లాయీస్
- అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయీస్ క్రికెట్ పోటీలు గ్రాండ్ సక్సెస్
- ముఖ్య అతిథులుగా డా.తుమ్మల యుగంధర్, మేయర్ నీరజ
- మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా రాజేష్
- ఉల్లాసంగా సాగిన అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయీస్ క్రికెట్ పోటీలు
- క్రీడల మీడియా పార్టనర్‌గా కెరటం న్యూస్

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి







అగ్రి ఇన్‌పుట్ డీలర్స్, ఎంప్లాయిస్ ఖమ్మం, భద్రాద్రి జిల్లా అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో టోర్నమెంట్ విజేతగా భద్రాచలం కింగ్స్ జట్టు విజయం సాధించింది. రన్నరప్ గా ఖమ్మం అగ్రి ఎంప్లాయిస్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. విజేతలకు టోర్నమెంట్‌లో



ప్రథమ స్థానంలో నిలిచిన భద్రాద్రి కింగ్స్ జట్టుకు భద్రాచలం జిల్లా అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ అసోసియేషన్ రూ. 25,116 లు మరియు ఖమ్మం జిల్లా ఖమ్మం జిల్లా అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుల్లఖండం నాగేందర్ రావు స్వయంగా రూ. 10,116 లు అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన ఖమ్మం అగ్రి ఎంప్లాయిస్ జట్టుకు ఖమ్మం భద్రాది ఖమ్మం జిల్లా అసోసియేషన్ రూ. 5,116 ల నగదు బహుమతిని విజేతలకు అందజేశారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచిన భద్రాద్రి కింగ్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన రాజేష్ కు అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ బాధ్యులు గుజ్జ అనిల్, పోటు శ్రీదర్ రూ.1,116 నగదు బహుమతిని అందజేశారు. కాగా ఉల్లాసంగా సాగిన అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయీస్ క్రికెట్ పోటీల నిర్వహణలో కెరటం న్యూస్ చానల్, పత్రిక మీడియా పార్టనర్‌గా వ్యవహరించింది. మ్యాచ్‌ల నిర్వహణను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ లైవ్ కవరేజీని అందించి అందరి మన్ననలు అందుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

**అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు...**

ఖమ్మం, భద్రాద్రి జిల్లా అగ్రి ఇన్ పుట్ డీలర్స్ ఎంప్లాయిస్ క్రికెట్ పోటీలు శనివారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సీనియర్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్, ఖమ్మం నగర మేయర్ నీరజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. మొదటిగా తుమ్మల యుగంధర్ టాస్ వేసి క్రీడా పోటీలను ప్రారంభించగా... ఖమ్మం నగర మేయర్ నీరజ బ్యాటింగ్ చేసి లాంచనంగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అగ్రి ఇన్‌పుట్ డీలర్స్ ఎంప్లాయిస్ క్రికెట్ పోటీల బాధ్యులు... సి వి పి చౌదరి, పుల్లఖండం నాగేంద్రరావు, బోడెపూడి నాగేశ్వరరావు, రామడుగు మనోహర్ రావు, నాళ్ళ సోమ సుందర్, కే దుర్గాప్రసాద్, వంకాయలపాటి రామలింగయ్య, తదితరుల ఆధ్వర్యంలో ఈ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్రికెట్ పోటీలు ఐక్యతను, మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, గోళ్ళ మురళి, ఏవో కిషోర్ బాబు, డీలర్లు మద్దినేని పురుషోత్తం, మేడూరి శ్రీనివాసరావు, పునుకుళ్ల పృథ్వి, వై నగేష్ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ విత్తనాల బాధ్యులు రాశి రమణ, పురుగుమందుల యూనియన్ బాధ్యులు డివిఎస్ శర్మ, ఫెర్టిలైజర్ బాధ్యులు మహేందర్ రెడ్డి, అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుజ్జ అనిల్, ప్రధాన కార్యదర్శి పోర్టు శ్రీధర్, చింతనిప్పు వెంకటయ్య, రామసాయి ఆలస్యం శంకర్, ఖమ్మం, భద్రాద్రి జిల్లాకు చెందిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లు, మొత్తం 250 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

**అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయీస్ క్రికెట్ పోటీలు గ్రాండ్ సక్సెస్**

అగ్రి ఇన్ పుట్ డీలర్స్, ఎంప్లాయీస్ క్రికెట్ పోటీలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. డా. తుమ్మల యుగందర్, మేయర్ నీరజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఈ పోటీల ప్రారంభోత్సవంలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల అగ్రి ఇన్ పుట్ డీలర్ల, ఉద్యోగుల అసోసియేషన్ బాధ్యులు హాజరయ్యారు. మొత్తం ఎనిమిది జట్టు పాల్గొన్న ఈ క్రికెట్ పోటీల్లో ప్రతీ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ప్రతీ మ్యాచ్‌లోనూ మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు ప్రకటించారు. టోర్నమెంట్ మొత్తం మీద మ్యాన్ ఆఫ్‌ది టోర్నమెంట్‌గానూ క్రికెటర్లకు ఇచ్చి ప్రోత్సహించారు.



**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వివరాలు...**

టోర్నమెంట్ మొత్తంలో మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా భద్రాద్రి జిల్లాకు చెందిన రాజేష్( భద్రాద్రి కింగ్స్ జట్టు) దక్కించుకున్నారు. ఇక మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ విషయానికి వస్తే..అగ్రినెట్స్ వర్సెస్ సీడ్ లెజెండ్స్ మధ్య జరిగిన మొట్టమొదటి మ్యాచ్‌లో 25 బంతుల్లో 34 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన గౌతమ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అగ్రి ఎంప్లాయీస్ వర్సెస్ అబ్దుల్ కలాం జట్ల మధ్య జరిగిన రెండో మ్యాచ్‌లో 7 బంతుల్లో 18 పరుగులు చేయడమే కాకుండా కీలకమైన సమయంలో రెండు కీలక వికెట్లు పడగొట్టిన ఎం. శ్రీనివాస్‌కు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. భద్రాచలం టైగర్స్ వర్సెస్ భద్రాద్రి కింగ్స్ జట్ల మధ్య జరిగిన మూడో మ్యాచ్‌లో 18 బంతుల్లో 31 పరుగులు చేయడంతో పాటు కీలకమైన మూడు వికెట్లు తీసుకున్న రాజేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అగ్రి నెట్స్ వర్సెస్ భద్రాద్రి కింగ్స్ జట్ల మధ్య జరిగిన నాలుగో మ్యాచ్‌లో 6 బంతుల్లో 27 పరుగులు చేసిన రాజేష్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక సెమీఫైనల్స్‌లో ఫెర్టి కింగ్స్ వర్సెస్ జై కిసాన్ జట్ల మధ్య జరిగిన ఐదో మ్యాచ్ (సెమీ ఫైనల్)లో 15 బంతుల్లో 27 పరుగులు చేసిన మోహన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింద. మరో సెమీఫైనల్‌లో అగ్రి ఎంప్లాయీస్ వర్సెస్ ఫెర్టి కింగ్స్ జట్ల మధ్య జరిగిన హోరా హోరీ పోరులో 20 బంతుల్లో 40 పరుగులు చేయడంతో పాటు కీలకమైన సమయంలో ఒక వికెట్ తీసిన ఎన్. శ్రీనివాస్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఏడో మ్యాచ్‌లో బి.సురేష్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అగ్రి ఎంప్లాయీస్ వర్సెస్ భద్రాద్రి కింగ్స్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా రాజేష్ దక్కించుకున్నారు.

## బీసీ ఆజాది పోస్టర్ ఆవిష్కరించిన ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీసీ ఆజాది ఫెడరేషన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.బీసీల న్యాయమైన హక్కుల సాధనకు ఫెడరేషన్ మేమెంతో..మాకంత అనే నినాదంతో త్వరలో పల్లెబాట కార్యక్రమం చేపట్టనుంది.ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ ప్రచురించిన పోస్టర్ ను ఎంపీ రవిచంద్ర శనివారం సాయంత్రం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా గౌరిశెట్టి వినోద్, ఇ.సిద్ధార్థ్,ఏ.నరేష్ తదితరులు ఉన్నారు.

## ఇంగ్లీషు ఒలంపియాడ్ లో స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల ప్రతిభ







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు 61 మంది జోనల్ లెవెల్ గోల్డ్ మెడల్స్ 40 సాధించారని, జోనల్ లెవెల్ బ్రాంజ్ మెడల్స్ 8 మంది విద్యార్థులు, స్కూల్ లెవెల్ గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ 8 మంది విద్యార్థులు సొంతం చేసుకున్నారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మెరిట్ సర్టిఫికెట్లను, మెడల్స్ ను శనివారం అందజేశారు. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు ఒలంపియాడ్ , క్రీడా, సాంస్కృతిక , ప్రతిభాపాటవ పోటీలలో తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# శ్రీనివాసుని సన్నిధిలో వద్దిరాజు రవిచంద్ర పూజలు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కలియుగ ఇష్ట దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఎంపీ రవిచంద్ర - విజయలక్ష్మి పుణ్య దంపతులు గురువారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని గోత్ర నామాలు, భక్తిప్రపత్తులతో ప్రత్యేక పూజలు చేశారు, కొబ్బరికాయలు కొట్టారు.వేద పండితులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే,వారు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

**తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి: ఎంపీ రవిచంద్ర**



తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు, జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు



ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఎంపీ వద్దిరాజు శ్రీవెంకటేశ్వర స్వామి తో పాటు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను వేడుకున్నారు.

# మినిస్టీరియల్ రాష్ట్ర ఫోరమ్‌కు ఘన సన్మానం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పాఠశాల విద్యాశాఖ మినిస్ట్రియల్ ఫోరం రాష్ట్ర శాఖకు రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న ఏం దేవేంద్ర కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆర్ అశోక్ ఈసీ మెంబర్‌గా జిలాని ఎన్నికైన సందర్భంగా ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాస్ రావు, టీఎన్జీవో ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ... విద్యా శాఖలో పనిచేస్తున్న సమస్త మినిస్ట్రీ రియల్ ఉద్యోగుల కు ఎల్లప్పుడూ టీఎన్జీవోస్ అండగా ఉంటుందని తమ సమస్యలను టీఎన్జీఎస్ ఖమ్మం జిల్లా కమిటీ తమ భుజస్కందాలపై వేసుకొని పరిష్కారం దిశగా పనిచేస్తుందని టీఎన్జీవోస్ ఎల్లవేళలా ఉద్యోగుల కు అండగా ఉంటుందని అన్నారు. టీఎన్జీవోఎస్ చేసే ప్రతి కార్యక్రమంలో



ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని కోరారు. పాఠశాల విద్యాశాఖ కేంద్ర ఫోరం ఫోరం ఖమ్మం జిల్లాకు సముచిత స్థానం కల్పించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. త్వరలోనే నూతన విద్యాశాఖ జిల్లా ఫోరమును ఏర్పాటు చేసి సముచి తస్థానం కల్పిస్తామని అన్నారు. ఉద్యోగులు అంద రూ ఐక్యంగా ఉండి జిల్లా విద్యాశాఖకు మంచి పేరు తీసుకొస్తున్నారని ఆ వెలుగులోనే ఇంకా మరింత బాధ్యతగా పని చేయాలని కోరారు .ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు జెడ్ ఎస్ జైపాల్ విజయ్ కుమార్ ,కోశాధికారి వల్లపు వెంకన్న, కార్యాలయ



పర్యవేక్షకులు చావా. శ్రీనివాసరావు, శ్రీధర్ బాబు, ఉపాధ్యక్షులు ఎర్ర .రమేష్ ,లలిత కుమారి, టీఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ. శ్రీనివాసరావు ,సహాయ కార్యదర్శి బి చంద్రశేఖర్, జిల్లా నాయకులు అస్లాం పట్టణ నాయకులు కే దిలీప్ విద్యాశాఖ ఫోరం బాధ్యులు రవిబాబు, చేపూరి నాగేశ్వరరావు ,యూసఫ్ పాషా, రాంబాబు, యాకూబ్ పాషా, ఏపీవో నరు కుల్లా శ్రీనివాసరావు ఏ ఎస్ ఓ వజ్జా కిషోర్, భాను, స్వర్ణలత, శ్రీదేవి ,జరీనా, మాణిక్యం, భద్రం, నరేందర్, భాస్కర్, సుబ్రహ్మణ్యం, శ్రీని వాస్ యాకూబ్ మియా, అనిత పాల్గొన్నారు.

## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**ఉమ్మడి జిల్లా బ్యూరో, కెరటం న్యూస్**

జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల మరియు రెవెన్యూ శాఖ ల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బందికి ఎల్ఆర్ ఎస్ దరఖాస్తుల స్క్రూటి నీకోసం ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించాల న్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ ల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వనరులు బఫర్ జోన్, ఎఫ్‌టిఏలలో ఉండవద్దన్నారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్‌ను గుర్తించాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోలు మధు, దామోదర్ రావు ను ఆదేశించారు.

## పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం శనివారం నుంచి ప్రారంభమయింది. నేడు 02-03-2025 (ఆదివారం) నుండి దేశ వ్యాప్తంగా ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టనున్న నేపథ్యంలో ముస్లిం సోదర, సోదరులకు ఖమ్మం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు తేవాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి ప్రత్యేకమైన 'గంగ జమునా తెహజీబ్' మరింతగా పరిఢవిల్లాలన్నారు. దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షలో ఉంటారని తాతా మధుసూదన్ గారు పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తిప్రపత్తులు, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారని వివరించారు. తెలంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరని వారు తెలిపారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని ధర్మాలను సమదృష్టితో చూశారన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో ఎస్‌బీఐటీ ప్రతిభ

- **మూడవ బహుమతి గెలుచుకున్న యస్‌బిఐటి విద్యార్థులు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

" జాతీయ స్థాయి ఇన్నోవేషన్ ఛాలెంజ్ భారతదేశం 2047" అనే పోటీలో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో మూడవ బహుమతి గెలుచుకోవడం తమకెంతో గర్వ కారణమని యస్ బి ఐ టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. భారతదేశం 2047 పేరుతో నిర్వహించిన ఈ ఛాలెంజ్ విద్యార్థులకు ఆవిష్కరణ, వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూర్షిప్) పై ప్రేరేపించి, ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించారని ఈ పోటీలో విద్యార్థులు తమ ఆలోచనలను ప్రదర్శించడం మాత్రమే కాకుండా, అనుభవజ్ఞులైన పరిశ్రమ నిపుణులు మరియు ప్రొఫెషనల్ ఎంట్రప్రెన్యూర్స్ నుండి అభిప్రాయాలను స్వీకరించే అవకాశం పొందుతారని తెలిపారు. భారతదేశం నలుమూలల నుంచి ప్రఖ్యాత ఐఐటీ విశ్వవిద్యాలయల నుంచి విద్యార్థులు తమ ఆలోచనలను ఈ పోటికి ఆన్ లైన్ ద్వారా పంపడం జరిగిందని, వాటిలో 25 ఆలోచనలను ప్యానెల్ సభ్యులు రెండో రౌండ్కు అర్హత సాధించినట్లు ప్రకటించారని, తర్వాత దశలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలను విశ్లేశించి ఫైనల్ రౌండ్ కు 12 టీమ్స్ ను ఎంపిక చేయగ, ఐసిఫ్ ఎఐ, జైపూర్ ప్రాంగణంలో నిర్వహించిన




ప్రత్యక్ష ప్రదర్శనలో తమ కళాశాల విద్యార్థులు బకర్ అలీ మునీబ్ మరియు పి.హనుమయ్యలతో కూడిన టీం మూడవ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు. కళాశాలలో విద్యార్థులుకు వినూత్న ఆలోచనలను వ్యాపార స్థాపన నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇన్నోవేషన్ సెల్ స్థాపించడం జరిగిందని ప్రత్యేక ఆధ్యాపకుల పర్యవేక్షణలో ప్రతి రోజు విద్యార్థుల కు కొంత సమయాన్ని కేటాయించామని, మొదటి సంవత్సరం నుంచే కోడింగ్ మరియు ఆప్టిట్యూడ్ పై ప్రత్యేక తరగతులు నిర్వహిస్తునట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డాఎఎ జి.ధాత్రి తెలిపారు. తమ విద్యార్థులు సాదించిన విజయం కేవలం తమ కళాశాల కే కాకుండా ఖమ్మం జిల్లా మరియు తెలంగాణా రాష్ట్రానికే కీర్తి తెచ్చినట్లు వారు తెలిపారు. ఈ పోటీ దేశంలోని అగ్రశ్రేణి బిజినెస్ మేనేజ్మెంట్, టెక్నాలజీ మరియు అకౌంటింగ్ విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకురావడం



ద్వారా, వారి వ్యాపార మరియు వ్యాపార స్థాపన నైపుణ్యాలను ప్రదర్శించేందుకు గొప్ప అవకాశాన్ని అందిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార మోడళ్ల పరంగా ఈ నైపుణ్యాలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయి. ఈ పోటీ ద్వారా భారతదేశ ప్రముఖ వ్యాపార నాయకులకు విద్యార్థులతో కలసి పనిచేసే అవకాశంతో పాటు శక్తివంతమైన నెట్వర్క్ ను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని, పరిశ్రమ నిపుణులు మరియు వివిధ రంగాల వ్యాపార గురువులతో మమేకమయ్యే అవకాశాన్ని కల్పించాలని ఉద్దేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస రావు, డాక్టర్ ఏ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ రవీంద్ర బాబు, డాక్టర్ ఎన్.శ్రీనివాస రావు, ఇన్నోవేషన్ సెల్ బాధ్యులు డాక్టర్ కే.స్ఫూర్తి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# రాయల రవన్న వర్ధంతిని జయప్రదం చేయండి



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల్లో విప్లవ ఉద్యమ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఎంఎల్ ప్రజాపంద నాయకునిగా 25 సంవత్సరాలు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసినటువంటి నాయకుడు ఆదివాసీల హక్కుల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతిఘటన పోరాటాలు నిర్వహించిన నాయకుడు మైదాన ప్రాంతాల్లో ఉద్యమాన్ని నిర్మించి ప్రజా హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి తన జీవితాంతం అజ్ఞాత జీవితం గడిపిన త్యాగశీలి అయిన నాయకుడని అలాంటి నాయకుడి తొమ్మిదో వర్ధంతి సభను ఖమ్మం లో 9 3 25న ఉదయం 11 గంటలకు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నాం ఆ సభను జయప్రదం చేయవలసిందిగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు చింతకాని మండల ఇన్చార్జి కోలేటి నాగేశ్వరావు పిలుపునిచ్చారు ఈరోజు చింతకాని మండల కేంద్రంలో రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని పోస్ట్ ఆవిష్కరణ చేసినారు ఈ సందర్భంగా కోలేటి నాగేశ్వరావు మాట్లాడుతూ నేడు సమాజంలో అన్ని రంగాలను పెట్టుబడి నియంత్రిస్తున్నది సరుకుల మార్కెట్ సమాజాన్ని మనుషుల మనుషులను కలుషితం చేస్తున్నది దేశంలో ఫాసిజం మనువాదం జత కలిసి మతం పేరుతో అగ్నికీలలు రాజేస్తున్నాయని అన్నారు నరేంద్ర మోడీ దేశభక్తి పేరుతో అధికారంలోకి వచ్చి అమెరికా సామ్రాజ్యవాదుల ముందు దేశ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాడని దేశ రక్షణ రంగాన్ని దేశ ఆర్థిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అమెరికన్ సామ్రాజ్యవాదుల కు తాకట్టు పెడుతున్నాడని దీనికి విరుగుడుగా ఈ దేశ ప్రజలకు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అందించిన సిద్ధాంత వెలుగులో ప్రజా ఉద్యమాలను నిర్వహించడమే పరిష్కారమని అన్నారు ఇంకా ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ 9వ తారీఖున రవన్న వర్ధంతి సందర్భంగా స్మారకోపన్యాసాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అనేక క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ క్లాసుల్లో విద్యా పరిరక్షణ కమిటీ జాతీయ నాయకులు రమేష్ పట్నాయక్ ఫాసిజం వర్గ వైరుధ్యాలు పై కే సతీష్ చందర్ సీనియర్ సంపాదకులు ప్రముఖ రచయిత మనస్మృతి మార్కెట్ సంస్కృతి పై కేజీ రామచంద్ర సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ రవన్న జీవితం సైద్ధాంతిక కృషిపై క్లాసులు ఉంటాయని వీరితోపాటు సిపిఎంఎల్ మాస్ లైన్ సెక్రెటరీ సభ్యులు కచ్చల రంగయ్య కే రమ గుమ్మడి నరసయ్య గుర్రం అచ్చయ్య పుసులూరు నరేందర్ తదితరులు పాల్గొంటారని తెలియజేసినారు ఈ పోస్ట్ ఆఫీస్ కరణ కార్యక్రమంలో మండల నాయకులు ఆడెపు కోటేశ్వరరావు బైరు నాగ సురేష్ ముర్రి మేకల నాగరాజు జొన్నలగడ్డ శ్రీనివాస్ పి అప్పారావు పి వెంకటేష్ నాగరాజు కిరణ్ పాల్గొన్నారు.

# పెండింగ్ ఎల్.ఆర్.ఎస్.దరఖాస్తులను పరిష్కరించాలి

- **అదనపు కలెక్టర్‌లు డా. శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ప్రణాళికాబద్ధంగా పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను మార్చి నెలాఖరు లోగా స్క్రూటినీ పూర్తి చేసి పరిష్కరించేలా చూడాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్. పై సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీ కోసం అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి బృందంలో నీటి పారుదల శాఖ అధికారి, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్, సంబంధిత అధికారులు ఉండాలని అన్నారు. మండలంలో అవసరమైన మేర లాగిన్



అందించడం జరుగుతుందని, అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకొని ప్రతి రోజూ ఎన్ని దరఖాస్తులు స్క్రూటినీ జరుగుతుందో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని అన్నారు. భూ క్రమబద్ధీకరణలో భాగంగా ప్రభుత్వ భూములలో, నీటి వనరుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో క్రమబద్ధీకరణకు అనుమతించరాదని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ధృవీకరణ చేయాలని, బృందంలో ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తును పూర్తి స్థాయిలో స్క్రూటినీ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. భూ క్రమబద్ధీకరణలో ఎక్కడైనా అవతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఎల్.ఆర్.ఎస్.



స్క్రూటినీ పూర్తి చేసుకుని ఆమోదించిన దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ మార్చి 31 లోపు ప్రభుత్వం అందించే రాయితీ వినియోగించుకునేలా చూడాలని అన్నారు. అనంతరం మండలాల వారిగా అదనపు కలెక్టర్ సమీక్షించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించి, సందేహాలను నివృత్తి చేసారు. ఈ సమావేశంలో డిపిఓ ఆశాలత, డిఎల్పీఓ రాంబాబు, ఖమ్మం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీయుల్లా, తహసీల్దార్ లు, ఎంపిడిఓ, నీటి పారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధ ఇంటి పన్నుల వసూళ్లు ఆపాలి

- **మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలి**
- **సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. స్థానిక బోడేపూడి భవనంలో మచ్చ మణి అధ్యక్షతన పార్టీ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీలు పరిధిలోని పలు వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు పోల్స్ తదితర పలు రకాల సమస్యలు అనేకం ఉన్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మున్సిపాలిటీలను పట్టించుకోని అభివృద్ధి చేసే పరిస్థితి కనపడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం అవుతున్న ఎటువంటి అబివృద్ధి నిధులు రావడంలేదని, ప్రస్తుతం మున్సిపాలిటీ పాలక వర్గం కూడా లేదని, "గుర్రం గుడ్డిదైనా ధానాకు తక్కువ ఏమీ లేదు అన్న చందం గా" మున్సిపాలిటీ పేరుతో ఎడాపెడా పన్నులు పెంచి వసూలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు.కొత్త మున్సిపాలి టీలలో సమగ్ర సర్వే చేసి ఇంటి పన్నులు వసూలు చేయాలని లేని పక్షంలో ప్రజా ఆందోళన తప్పదని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు భారంగా ఉన్న ఇంటి పన్నుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, అలాగే దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పట్టణ కార్యదర్శి



చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు హరి వెంకటేశ్వరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, గుమ్మా నర్సింహారావు, రాచబంటి భత్తిరన్న, తోట కృష్ణవేణి, కామినేని రవి, సంక్రాంతి శ్రీనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.